ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 04.02.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజా సంక్షేమం కోసం తమ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

2. హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్వే కారిడార్స్ ద్వారా పాలమూరు జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

3. హైదరాబాద్ ను చలన చిత్ర పరిశ్రమకు ముఖ్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

4. జగిత్యాల శాసన సభ్యుడు సంజయ్ అనర్హత పిటిషన్ ను స్పీకర్ తిరస్కరించారు.

------------------------------

**CM**

ప్రజా సంక్షేమం కోసం తమ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సాయంత్రం మిర్యాలగూడ మండలం గూడూర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. 200 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గూడూర్ లో జరిగిన ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో ప్రసంగిస్తూ.... ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించి మున్సిపల్ ఎన్నికల్లో మద్దతునివ్వాలని కోరారు.

**బైట్ - రేవంత్ రెడ్డి**

**MSV**

--------------------------------

**KISHAN REDDY**

పాలమూరు జిల్లాలో బీజేపీకి మొదటి నుంచి గట్టి పట్టు ఉందని, అన్ని సందర్భాల్లో అండగా నిలిచిందని కేంద్ర  మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తదితర నాయకులు పాల్గొన్న పార్టీ విజయ సంకల్ప సభలో ఆయన ప్రసంగిస్తూ... గతంలో చంద్రశేకర్ రావు ఇప్పుడు రేవంత్ రెడ్డి ఇద్దరు ముఖ్యమంత్రులు జిల్లాకు ప్రాతనిధ్యం వహించినా జిల్లాను అభివృద్ధి చేయలేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ లో మహబూబ్ నగర్ మీదుగా వెళ్లే హైస్పీడ్ రైళ్లకు 5 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు.

**MSV**

--------------------------------

**GADDAR AWARDS**

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు హైదరాబాద్ ను కేంద్రంగా చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. సచివాలయంలో ఈ రోజు జరిగిన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ జూరీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్ లో అన్ని భాష చిత్రాలను రూపొందించేందుకు అనువైన సౌకర్యాలు ఉన్నాయని ఆయన తెలిపారు. వాణిజ్య పరమైన అంశాలతో పాటు సామాజిక సందేశంతో కూడిన చిత్రాలను దృష్టిలో ఉంచుకుని పురస్కారాలు ఎంపిక చేయాలని ఆయన న్యాయ నిర్ణేతలను కోరారు. ఆ నెల 6వ తేదీ నుంచి పోటీకి వచ్చిన చిత్రాలను న్యాయ నిర్ణేతలు వీక్షిస్తారని, ఉగాదికి అవార్డుల బహుకరణ కార్యక్రమం ఉంటుందని భట్టి విక్రమార్క చెప్పారు.

**MSV**

--------------------------------

**KTR**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొనసాగుతున్న సిట్ విచారణ విభజన వ్యూహాన్ని స్పష్టం చేస్తున్నదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విమర్శించారు. ఆర్థిక వివాదంలో ముఖ్యమంత్రి పాత్ర పై తదుపరి విచారణను అడ్డుకోవడానికి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సాగదీస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్ లో ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ...ముఖ్యమంత్రికి సంబంధం ఉన్న బినామీ కంపెనీకి ఇటీవల సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసిందని తెలిపారు.

**MSV**

----------------------------

**MAHESH**

మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్ కు పట్టం కట్టాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రజలను కోరారు. ఈ  రోజు గాంధీ భవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణలో బీజేపీ ఉనికి నామమాత్రమేనని అన్నారు. తెలంగాణకు కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించని విషయాన్ని బీజేపీ నాయకులను ప్రజలు నిలదీయాలని కోరారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ప్రజలకు ఏమని సమాధానమిస్తారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

**MSV**

------------------------------

**తుమ్మల నాగేశ్వరరావు**

దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందని  మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ గ్రామంలో రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో మంత్రి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులు,

నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి కోరారు.

**బైట్ తుమ్మల నాగేశ్వర్ రావు**

**పీటీసీ – కరీంనగర్**

-------------------------------

**పీఎం కిసాన్**

ఆసిఫాబాద్ జిల్లాలోని రైతులు రానున్న రోజుల్లో పిఎం కిసాన్, ఇతర సంక్షేమ పథకాల లబ్ది కోసం వెంటనే తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి సూచించారు. బెజ్జూర్ మండల వ్యవసాయ కార్యాలయంలో రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో లక్ష 16 వేల మంది రైతులు ఉన్నారని, ఇప్పటివరకు 58 శాతం వరకు మాత్రమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.

**బైట్ వ్యవసాయ అధికారి వెంకటి**

**పీటీసీ - ఆసిఫాబాద్**

-----------------------------

**బండి సంజయ్**

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో నిర్వహించిన సమావేశాల్లో పాల్గొని మాట్లాడుతూ..... ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినట్లు ఆధారాల్లేవంటూ

శాసనసభ స్పీకర్ తీర్పు ఇవ్వడం సరికాదని, అయితే "స్పీకర్ నిజాయితీ పరులని, ఆయనపై కాంగ్రెస్ ఒత్తిడి తెస్తోందని సంజయ్ అన్నారు.

**బైట్ బండి సంజయ్**

**పీటీసీ - రాజన్న సిరిసిల్ల**

------------------------------

**JAGITYAL**

జగిత్యాల శాసన సభ్యుడు సంజయ్ అనర్హత పిటిషన్ ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తిరస్కరించడంతో ఆయనకు ఊరట లభించింది. సంజయ్ పార్టీ మారారని ఆరోపిస్తూ ఆయన్ని అనర్హులుగా చేయాలని బీఆర్ఎస్ శాసన సభ్యుడు జగదీష్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. అయితే పార్టీ మారినట్లుగా నిర్ధారించే తగిన ఆధారాలు లేవని స్పీకర్ రూలింగ్ ఇచ్చారు. ఇప్పటివరకు స్పీకర్ ప్రసాద్ కుమార్ ఎనిమిది మంది శాసన సభ్యులపై వచ్చిన పిటిషన్లను తిరస్కరించారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్ ల అనర్హత పిటిషన్లపై విచారణ ఈ నెల 19కి వాయిదా వేశారు.

**MSV**

-----------------------------

**CASE**

తాను ఇప్పటికి బీఆర్ఎస్ లోనే కొనసాగుతున్నట్లు జగిత్యాల శాసన సభ్యుడు సంజయ్ కుమార్ స్పీకర్ నిర్ణయానికి స్పందనగా స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్ లో సభ్యుడిగా ఉన్నానని ధృవీకరిస్తూ అధికారికంగా ప్రమాణ పత్రం దాఖలు చేశానని గుర్తు చేశారు. ప్రతి నెల బీఆర్ఎస్ పార్టీకి విరాళంగా తన వేతనం నుంచి నెల నెల 5 వేల రూపాయలు వెళుతున్నట్లు కూడా సంజయ్ వివరించారు.

మరోవైపు ఈ పరిణామం హాస్యాస్పదంగా ఉందని శాసన సభ్యుడు కే.పి. వివేకానంద ఆరోపించారు. 8 మంది సభ్యుల అనర్హతకు సాక్షం లేదని స్పీకర్ నిర్ణయించడం వారిని కాపాడడం కోసం తీసుకున్నదని అన్నారు.

**MSV**

-------------------------------

**హరీష్ రావు**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిందని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉప నేత హరీష్ రావు ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ మాదారంలో మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వృద్ధుల ఫించన్ 4 వేలకు పెంపు, మహాలక్ష్మి పథకంలో నెలకు 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం వంటి పథకాలు ఎగవేసిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందని అన్నారు.

**పీటీసీ - సంగారెడ్డి**

--------------------------------